క్లుప్తంగా

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

పలాస: బొడ్డపాడులో మంగళవారం పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 200 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. పలాస మండల పశువైద్యాధికారి కె.మధుబాబు మాట్లాడుతూ.. పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. లైవ్‌స్టాక్ అసిస్టెంటు పి.లక్ష్మి, ఎ.హెచ్.ఎ.ఎస్.మహేశ్, గోపాల మిత్ర కె.వాసు పాల్గొన్నారు.

ఘనంగా కంచమ్మతల్లి సంబరం

కంచిలి: మండల కేంద్రం కంచిలిలోని కంచమ్మ తల్లి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో కంచమ్మ తల్లి సంబరం మంగళవారం ఘనంగా జరిగింది. స్థానిక ఆటో స్టాండ్ నుంచి రెండు గజ ముద్దలు, రెండు కాళీకా వేషధారణలు, డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా కంచమ్మతల్లి సంబరం ఉత్సాహంగా సాగింది. ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ నాయకుడు ఇప్పిలి క్రిష్ణారావు, టీడీపీ నేతలు జగదీష్ పట్నాయక్, మద్దిల కేశవరావు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం

టెక్కలి రూరల్: పోలవరం గ్రామానికి చెందిన బడబందల దమయంతి భర్తను కోల్పోయింది. నిరుపేద కుటుంబం కావడం, కుమార్తె విజయకు వివాహం చేసేందుకు ఇబ్బంది పడుతుంది. ఈ విషయం తెలుసుకున్న అక్షరసేవా ఫౌండేషన్ సభ్యులు పది వేల రూపాయలను మంగళవారం వారికి అందించి ఆదర్శంగా నిలిచారు. కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ బొడ్డేపల్లి నేతాజీ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి రామారావుకు సత్కారం


రామారావును సత్కరిస్తున్న నాయకులు

కోటబొమ్మాళి: స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా వైఎస్సార్‌సీపీ తరువున పోటీ చేస్తున్న నర్తు రామారావును కోటబొమ్మాళి జెడ్పీటీసీ సభ్యుడు దుబ్బ వెంకటరావు, మండలానికి చెందిన పలువురు నాయకులు సన్మానించారు. రామారావుకు పార్టీ టిక్కెట్టు ప్రకటన అనంతరం తొలిసారిగా మంగళవారం కోటబొమ్మాళి వచ్చి పార్టీ నాయకులను కలిసి మద్దతు కోరారు. కార్యక్రమంలో కాళింగ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.హేమసుందరరాజు, ఎంపీటీసీ సభ్యులు అన్నెపు రామారావు, హెచ్.గోవిందరావు, కె శ్రీనివాసరెడ్డి, పార్టీ నాయకులు పేడాడ వెంకటరావు, బి.రామం, బొడ్డు చెంచు పాల్గొన్నారు.

గుళికల తయారీపై అవగాహన

కంచిలి: ప్రకృతి వ్యవసాయ విధానంలో విత్తన గుళికలు తయారీపై ప్రకృతి వ్యవసాయం సబ్ డివిజన్ యాంకర్‌లు యశోద, లోహిదాస్‌లు రైతులకు అవగాహన కల్పించారు. గోకర్ణపురం గ్రామంలో మంగళవారం రైతులు సమావేశం ఏర్పాటు చేసి గుళికల తయారీ విధానాన్ని వివరించారు. డీపీఎం, ఈవీసీ, ఆర్డీవో ఆదేశాల మేరకు రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సామూహిక విత్తన గుళికలు తయారు చేయడంతో పంటలు దిగుబడులు పెరుగుతోందన్నారు. కార్యక్రమంలో ఐసీఆర్‌పీ కామరాజు, సుహాసిని, చిట్టిబాబు, శిరీష, రేవతి ఉన్నారు.

ఉపాధ్యాయినులకు సత్కారం

ఇచ్ఛాపురం రూరల్: మహిళలు పురుషులకు దీటుగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని కొళిగాం ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరేంద్రనాథ్ పట్నాయక్ అన్నారు. పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మంగళవారం ముందస్తుగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయినులు రాణి బెహరా, అమిత బెహరా, దేవాకి, దేవి, రాణి గౌడ, బర్షా నాయక్, మీనా కుమారీ బెహరాలను దుశ్శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మిను, ప్రశాంత్, రామినాయుడు, లక్ష్మీకాంత్, తిరుపతి, తిరుమలరాం, జనార్దన్ పాల్గొన్నారు.

ఆయిల్ లీకై మంటలు

కాశీబుగ్గ: ఆయిల్ లీకై మంటలు చెలరేగిన సంఘటన పలాస ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో మంగళవారం చోటుచేసుకుంది. ఇండస్ట్రియల్ పార్కుకు సమీపంలో ఉన్నటువంటి ధనలక్ష్మి ఆయిల్ మిల్‌లో పైపు లీకవడంతో మంటలు వ్యాపించాయి. అప్రమత్తమైన కార్మికులు ఫైర్ నియంత్రణ పరికరాలతో మంటలను అదుపు చేసే ప్రయత్నం చేశారు. సమాచారం అందుకున్న కాశీబుగ్గ అగ్నిమాపక సిబ్బంది కూడా చేరుకొని మంటలను అదుపు చేశారు.

నవోదయ స్టడీ మెటీరియల్ పంపిణీ

కంచిలి: పెద్దశ్రీరాంపురం ప్రాథమిక పాఠశాలకు చెందిన ఐదో తరగతి విద్యార్థులకు జైభీమ్ సేన వారి ఆధ్వర్యంలో జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా పంపిణీ చేశారు. మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో జైభీమ్ సేన సభ్యులు మాట్లాడుతూ.. విద్యార్థుల ఉన్నతాభివృద్ధికి అండగా ఉంటామన్నారు. జైభీమ్ సేన జిల్లా కోశాధికారి మర్రిపాటి పూర్ణచంద్రుడు, కంచిలి శాఖ ప్రధాన కార్యదర్శి భగవతిరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మురళీకృష్ణ పాల్గొన్నారు.



అన్నింటా ఆదర్శం

మహిళలు అన్నిరంగాల్లో పురుషులకు సమానంగా రాణిస్తున్నారు. రాష్ట్రంలోని వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం తీసుకుంటున్న చర్యలు, అమలు చేస్తున్న పథకాలతో మరింతగా అభివృద్ధి చెందుతున్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సంఘంలో గుర్తింపు పొందిన మహిళామణులు ఏమన్నారో వారి మాటల్లోనే..

చదువుతోనే లక్ష్యసాధన



ఆడపిల్లలు కష్టపడి చదవడం ద్వారా లక్ష్యాన్ని చేరుకోగలరు. దీనికి ప్రణాళిక అవసరం. ఇలా చేస్తే ఉజ్వలభవిష్యత్ సాధ్యం. మా తల్లిదండ్రులు ప్రోత్సాహంతో బాగా చదివి సబ్ డివిజనల్ అటవీ శాఖ అధికారి స్థాయికి చేరాను. టెక్కలి, పలాస ఫారెస్ట్ డివిజన్ పరిధిలో ధైర్యంగా ఉద్యోగం చేయగలుతున్నారు. ప్రకృతిపైన, వన్యప్రాణులపై ప్రేమతో మెలగాలి. అందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు.

ఇ.హారిక, సబ్ డీఎఫ్‌వో, టెక్కలి, పలాస

మహిళాభ్యుదయానికి ప్రాధాన్యత



వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఆవిర్భావం నుంచి మహిళలకు ఆదరణ పెరిగింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళలకు అన్నింటా ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇందులో భాగంగానే నాకు మున్సిపల్ చైర్‌పర్సన్‌గా అవకాశం కల్పించారు. మహిళా సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. సమాజంలో మహిళలకు గుర్తింపు వచ్చింది.

– పిలక రాజలక్ష్మి, మున్సిపల్ చైర్‌పర్సన్, ఇచ్ఛాపురం

మహిళా సాధికారత దేశానికే ఆదర్శం



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళల అభ్యున్నతి కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నారు. ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు.. మహిళా సాధికారత దేశానికే ఆదర్శంగా నిలిచింది. రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా మహిళలకు ఎంతగానో ప్రోత్సహిస్తున్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకుని మహిళలంతా విద్యా వంతులుగా ఎదగాలి.

–డాక్టర్ కిల్లి కృపారాణి, కేంద్ర మాజీ మంత్రి

చట్ట సభల్లో ప్రాధాన్యత



ప్రస్తుత ప్రభుత్వం చట్ట సభల్లో మహిళలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తోంది. ప్రభుత్వం అమలు చేసే ప్రతి సంక్షేమ పథకంలో మహిళలకు ఎంతో సముచిత స్థానం కల్పిస్తున్నారు. ముఖ్యంగా దిశ చట్టం దేశ చరిత్రలో అగ్రగామిగా నిలిచింది. మహిళల సంక్షేమం కోసం పాటు పడుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు.

–దువ్వాడ వాణి,జెడ్పీటీసీ, టెక్కలి

మహిళలకు రక్షణగా చట్టాలు



సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులను పూర్తిస్థాయిలో నియంత్రించేందుకు ప్రభుత్వం కఠినతరమైన చట్టాలను అమలు చేస్తోంది. ఇందులో భాగంగా దిశ చట్టం వరంగా మారింది. అంతే కాకుండా గ్రామ సచివాలయాల్లో ప్రత్యేకంగా మహిళా పోలీస్ వ్యవస్థకు వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం రూపకల్పన చేసింది. మహిళలకు ఆర్థిక చేయూతనిచ్చే విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు. దిశ యాప్‌తో మహిళలకు మరింత రక్షణ కల్పిస్తున్నారు.

–చింతాడ మంజు, వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు

సీనియర్ సివిల్ జడ్జిగా రాణిస్తున్న శ్రీదేవి


తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్ ఉజ్జాల్‌భుజయాన్‌తో అట్టాడ శ్రీదేవి

కవిటి: బల్లిపుట్టుగకు చెందిన అట్టాడ శ్రీదేవి న్యాయవాది వృత్తిలో రాణిస్తూ గుర్తింపు తెచ్చుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని రంగారెడ్డి జిల్లా సీనియర్ సివిల్ జడ్జిగా, డిస్ట్రిక్ట్ లీగల్ సెల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీగా రాణిస్తున్నారు. తండ్రి దివంగత న్యాయవాది అట్టాడ పాపారావుతో కలిసి చిన్నతనం నుండే కోర్టులో జరిగే వాదనలు, విచారణలు వినడం, తమ ఇంటికి వచ్చే హైకోర్టు న్యాయవాదులను దగ్గరగా పరిశీలించి తాను కూడా ఈ వృత్తిలో రాణించాలనే లక్ష్యంతో ముందుకుసాగారు. ఒకటి నుంచి ఆరో తరగతి వరకు సోంపేట బాలికల పాఠశాలలో, బొరివంక ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుకున్నారు. ఇంటర్మీడియెట్‌లో బైపీసీ తీసుకోవాలన్న తండ్రి ఆకాంక్షలకు భిన్నంగా సీఈసీ గ్రూపు తీసుకున్నారు. ఈ నిర్ణయం తండ్రికి రుచించలేదు. అయినా పట్టుదలతో చదివి శ్రీకాకుళం ఎస్‌పీఆర్ లాకాలేజీలో న్యాయవాద విద్య పూర్తిచేసింది. అనంతరం తొలి ప్రయత్నంలోనే మేజిస్ట్రేట్ ఉద్యోగానికి ఎంపికైనా వయస్సు సరిపోకపోవడంతో ఆగిపోయింది. రెండో ప్రయత్నంలో విఫలమైన తర్వాత మరింతశ్రద్ధపెట్టి మూడో ప్రయత్నంలో జూనియర్ సివిల్‌జడ్జిగా కోదాడలో ఉద్యోగ ప్రస్థానం ప్రారంభించారు. ఇటీవలే రంగారెడ్డి జిల్లా సీనియర్ సివిల్ జడ్జిగా పదోన్నతిపొందారు. అత్యాచార, మర్డర్ తదితర కేసుల్లో అన్యాయానికి గురైన మహిళలకు ప్రభుత్వం ఇచ్చే కార్పస్‌ఫండ్‌తో మహిళలకు ఆర్థిక భరోసా ఉందని బాధితులకు తెలిపింది. ఇలా తన పరిధిలో రూ.20 కోట్ల ప్రభుత్వ సాయాన్ని బాధితులకు అందించడంలో డిస్ట్రిక్ట్ లీగల్‌సర్వీసెస్ అథారిటీ సెక్రటరీగా అట్టాడ శ్రీదేవి న్యాయమూర్తిగా అబలలకు న్యాయం చేశారు. లోక్‌అదాలత్ కేసులు సత్వర పరిష్కారంలో తనదైన ముద్రవేసి ఉన్నతాధికారుల ప్రశంసలు పొందింది.

లక్ష్యాన్ని చేరుకోవాలి


డ్యాన్స్‌తో సందడి చేస్తున్న విద్యార్థులు

సంతబొమ్మాళి: విద్యార్థులు ఇష్టంతో చదివి అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని నౌపడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.నారాయణరావు అన్నారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థుల వీడ్కోలు సభను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చదువులో ఏకగ్రత ముఖ్యమన్నారు. ఇదే భవిష్యత్‌లో ఉన్నతంగా నిలబెడుతోందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పి.బృందాదేవి, పీఏసీఎస్ డైరెక్టర్ పి.రవికుమార్‌రెడ్డి, అధ్యాపకులు ఉన్నారు.

విద్యార్థులకు టెస్ట్ పేపర్లు అందజేత

టెక్కలి రూరల్: తలగం ఎట్ నౌపడ ఆర్ఎస్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 43 మంది విద్యార్థులకు ఉపాధ్యాయుడు రాంపాత్రుని వీరాస్వామి జీవశాస్త్రానికి సంబంధించిన టెస్ట్ పేపర్లను మంగళవారం పంపిణీ చేశారు. త్వరలో పరీక్ష రాయనున్న వారికి ఇవి ఎంతోగానో ఉపయోగపడతాయన్నారు. ప్రధానోపాధ్యాయుడు ఎ.ధర్మారావు ఉన్నారు.

కిడ్నీ వ్యాధిపై జాగ్రత్తలు అవసరం


సమావేశంలో మాట్లాడుతున్న వైద్యులు

మందస: కిడ్నీవ్యాధిగ్రస్తులు జాగ్రత్తలు తీసుకోవడం ఎంతో అవసరమని మందస పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ మద్దిల సంపత్‌రావు, హరిపురం సామాజిక ఆరోగ్యకేంద్రం డయాలసిస్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ బ్రహ్మర్షి అన్నారు. మందస పట్టణంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. గ్రామాల్లో ఏఎన్ఎం, ఎంఎల్‌హెచ్‌పీ, ఆశవర్కర్లు, వైద్య సిబ్బంది సమన్వయంగా పని చేయాలన్నారు. కిడ్నీవ్యాధితో బాధ పడుతున్న వారిని గుర్తించి వారికి అవగాహన కల్పించాలన్నారు. మధుమేహం, రక్తపోటు నియంత్రణలో ఉంచుకోవాలన్నారు. ప్రతి ఆరు నెలలకొకసారి వైద్య పరీక్షలు తప్పని సరిగా చేయించుకునేలా పర్యవేక్షించాలన్నారు. అపోలో డయాలసిస్ సెంటర్ మేనేజర్ అనిల్‌స్వరూప్ కిడ్నీవ్యాధిగ్రస్తులు తీసుకోవాల్సిన ఆహారం, జాగ్రత్తలు వివరించారు. వరల్డ్ కిడ్నీ డే వారోత్సవాలు సందర్భంగా ఈ సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మందస పీహెచ్‌సీ సిబ్బంది టి.లీలారాణి, ఎస్.పెంటమ్మ, రుక్మిణి, బి.మంగమ్మ, ఎల్టీ వై.నాగరాజు పాల్గొన్నారు.

గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ చారిత్రాత్మకం

- సమన్వయకర్త సాయిరాజ్


కేక్ కట్‌చేస్తున్న సాయిరాజ్

ఇచ్ఛాపురం: విశాఖలో ఇటీవల జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ దేశంలోనే చారిత్రాత్మకంగా నిలిచిపోతుందని నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ అన్నారు. పురుషోత్తపురం వద్ద కేక్ కట్ చేసి సమ్మిట్ విజయోత్సవాన్ని మంగళవారం జరుపుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సమ్మిట్ ద్వారా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్రాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు.. అవకాశాలు ఏమిటో ప్రపంచానికి చాటిచెప్పారన్నారు. రాష్ట్రంలో రూ. 13 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను ఆహ్వానిస్తూ.. 20 రంగాల్లో సుమారు ఆరు లక్షల ఉద్యోగాల కల్పన సాధన కోసం తీసుకుంటున్న చర్యలు ముఖ్యమంత్రి జగన్ దార్శనికతకు నిదర్శనమన్నారు. కార్యక్రమంలో రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి, ఏఎంసీ చైర్మన్ ఎస్.బాబూరావు, ప్రచారవిభాగ జిల్లా అధ్యక్షుడు తాడి ఆదిరెడ్డి, క్రిస్టియన్ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రత్తి అన్వేష్, మున్సిపల్ వైస్ చైర్మన్లు ఉలాల భారతిదివ్య, లాబాల స్వర్ణమణి, చాత్తాద శ్రీవైష్ణవ కార్పొరేషన్ డైరెక్టర్ రాంజీ, సచివాలయాల కన్వీనర్ సాలిన ఢిల్లీ, కౌన్సిలర్లు సుగ్గు ప్రేమ్‌కుమార్, పి.మధుమూర్తి, నాయకులు సల్లా దేవరాజు, చాట్ల తులసీదాస్, ప్రకాశరావుపట్నాయక్, సీహెచ్ తిరుపతి పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహించాలి

- పరిశీలకుడు శ్యామలరావు


పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు

టెక్కలి: ఈ నెల 13వ తేదీన జరగనున్న స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలను ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా ప్రశాంతంగా నిర్వహించాలని ఎన్నికల పరిశీలకుడు శ్యామల రావు అన్నారు. టెక్కలి సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని, పరిసర ప్రాంతాలను మంగళవారం పరిశీలించారు. అనంతరం డివిజన్ పరిధిలోని పోలీస్, రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలింగ్ ప్రక్రియ మొదలైనప్పటి నుంచి ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ విషయంలో పోలీసులు మరింత అప్రమత్తంగా ఉండాలని, పోలింగ్ కేంద్రం లోపల ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈయనతో పాటు జేసీ ఎం.నవీన్ కుమార్, టెక్కలి సబ్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి, కాశీబుగ్గ డీఎస్పీ ఎం.శివరామిరెడ్డితో పాటు డివిజన్ పరిధిలోని పోలీస్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

- డ్రోన్ల తయారీపై వర్క్‌షాప్


డ్రోన్ల తయారీలో నిమగ్నమైన విద్యార్థులు

టెక్కలి: అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ వి.వి.నాగేశ్వరరావు అన్నారు. డ్రోన్ల తయారీ, డిజైన్లపై కళాశాలలో మూడు రోజుల వర్క్‌షాప్‌ను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కళాశాలలో నిర్వహిస్తున్న యాస్పైర్ 2కె23 సాంకేతిక సదస్సులో భాగంగా డ్రోన్ల తయారీ, డిజైన్లపై వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఇందులో ఆదిత్య కళాశాలతో పాటు పంజాబ్ యూనివర్సిటీ విద్యార్థులు పాల్గొంటున్నారన్నారు. ఉత్తమ డ్రోన్ తయారీ చేసిన వారికి ప్రోత్సహకాలు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, రిసోర్సు పర్సన్‌లు, కోఆర్డినేటర్లు భవానీశంకర్, గురుమూర్తి, డి.రఘువీర్, ఎ.సతీష్‌కుమార్, డి.భానుచందర్, యు.డి.ప్రసన్నకుమార్, పి.శ్రీహరి పాల్గొన్నారు.

సుధాకర్‌కు తొలి ప్రాధాన్యత ఓటు

- ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్ సీపీ శ్రేణుల విజ్ఞప్తి


టెక్కలిలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ సరోజనమ్మ తదితరులు


కాశీబుగ్గ: ప్రచారంలో మున్సిపల్ నాయకులు


కోటబొమ్మాళిలో ప్రచారం చేస్తున్న సర్పంచ్ సంజీవరావు, నాయకులు

టెక్కలి: ఈ నెల 13వ తేదీన జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ మద్దతుతో పోటీ చేస్తున్న సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఎంపీపీ ఎ.సరోజనమ్మ కోరారు. మంగళవారం పట్టణంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.

వజ్రపుకొత్తూరు: సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలిన శ్రీనివాసరావు, జిల్లా ప్రణాళికా సంఘం మాజీ అధ్యక్షుడు, హనుమంతు వెంకటరావు దొర కోరారు. అనంతగిరి, ఉండ్రుకుడియా, మహదేవిపురం, బట్టుపాడు గ్రామాల్లో పర్యటించి పట్టభద్రులను స్వయంగా కలిశారు. బ్యాలెట్ నమూన పత్రాన్ని అందించి ఓటు వేసే విధానాన్ని వివరించారు.

మందస: ఎంపీపీ డొక్కరి దానయ్య, జెడ్పీటీసీ సభ్యురాలు సవర చంద్రమ్మ, వైస్ ఎంపీపీ కొర్నాని ఆదినారాయణ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అగ్గున్న సూర్యారావు గిరిజన గ్రామాలైన సాబకోట, చీపి, కొంకడాపుట్టి, కొండలోగాం, బసవసాయి, బొగాబంద, టంగరాపుట్టి, కుసుమల పంచాయతీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

సంతబొమ్మాళి: సీతంరాజు సుధాకర్‌కు మద్దతుగా పీఏసీఎస్ చైర్మన్ కెల్లి జగన్నాయకులు తదితరులు ఉమిలాడ, పాల తలగాం, భోరుభద్ర, గోవిందపురం సచివాలయ పరిధిలోని గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు.

పలాస: బ్రాహ్మణతరాలో సుధాకర్‌కు మద్దతుగా నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు.

కోటబొమ్మాళి: సుధాకర్‌ను గెలిపించాలని కోరుతూ జర్జంగిలో జెడ్పీటీసీ సభ్యుడు దుబ్బ వెంకటరావు, కాళింగ కార్పొరేషన్ డెరెక్టర్ ఎస్.హేమసుందరరావ ప్రచారం నిర్వహించారు. కోటబొమ్మాళిలో సర్పంచ్ కాళ్ల సంజీవరావు, పార్టీ నాయకులు జి.నాగభూషణరావు ప్రచారం చేపట్టారు.

కాశీబుగ్గ: సుధాకర్‌కు మద్దతుగా పార్టీ నాయకులు జంటపట్టణాల్లో పర్యటించి పట్టభద్రులను కలిసి ఓటును అభ్యర్థించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు బెల్లాల శ్రీనివాసరావు, సీహెచ్‌సీ చైర్మన్ డబ్బీరు భవానీశంకర్, కౌన్సిలర్లు సవర సోమేశ్వరరావు, బడగల బళ్లయ్యనాయుడు, శిష్టు గోపి, బల్ల శ్రీను ఉన్నారు.

ఇచ్ఛాపురం: సుధాకర్‌కి మొదటి ప్రాధ్యానత ఓటు వేసి మద్దతునివ్వాలని నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ఆదర్శ పాఠశాల, పురుషోత్తపురం, రత్తకన్న మున్సిపల్ ఉన్నత పాఠశాలు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, స్వర్ణభారతి, శాంతినికేతన్ పాఠశాలల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఓటర్లకు కరపత్రాలను పంపిణీ చేశారు. సీడాప్ చైర్మన్ సాడి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి, డీసీఎంఎస్ చైర్మన్ సల్లా సుగుణదేవరాజ్, ప్రచారవిభాగ జిల్లా అధ్యక్షుడు తాడి ఆదిరెడ్డి, క్రిస్టియన్ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రత్తి అన్వేష్, మున్సిపల్ వైస్ చైర్మన్లు ఉలాల భారతిదివ్య, లాబాల స్వర్ణమణి, చాత్తాద శ్రీవైష్ణవ కార్పొరేషన్ డైరెక్టర్ రాంజీ పాల్గొన్నారు.

సోంపేట: సీతం రాజు సుధాకర్ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పట్టభద్రుల ఓటర్లను జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ కోరారు. సోంపేట పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లోని ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్, జెడ్పీటీసీ సభ్యుడు తడక యశోద, పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం రూరల్: సుధాకర్‌కు మద్దతుగా పార్టీ నాయకులు డొంకూరు, కొళిగాం పంచాయతీల్లో ప్రచారం చేశారు.


ఇచ్ఛాపురం: ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులకు కరపత్రాలు అందజేస్తున్న సాయిరాజ్


సోంపేటలో ప్రచారం చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ విజయ తదితరులు

సంక్షిప్తంగా...

జెడ్పీ చైర్‌పర్సన్‌కు సత్కారం


జెడ్పీ చైర్‌పర్సన్ విజయను సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

సోంపేట: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బేసిరామచంద్రాపురం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయను మంగళవారం సత్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. జిల్లా అభివృద్ధికి జెడ్పీ చైర్‌పర్సన్ విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. అనంతరం జెడ్పీటీసీ సభ్యురాలు తడక యశోదను కూడా సత్కరించారు. ప్రధానోపాధ్యాయులు ఉమా మహాపాత్రో, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

పసికందు మృతి!

కాశీబుగ్గ: పలాస ప్రభుత్వ సామాజిక ఆస్పత్రిలో పసికందు మృతి చెందింది. ప్రసవ వేదనతో ఆస్పత్రిలో చేరిన గర్భిణికి సరైన వైద్యం అందకపోవడంతోనే పాప చనిపోయిందని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. అయితే దీన్ని వైద్యాధికారులు ఖండించారు. వివరాల్లోకి వెళితే.. పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి ఉదయపురంలో నివాసం ఉంటున్న రాజాం సురేష్, విజయ దంపతులు. విజయ పురిటినొప్పులతో సోమవారం రాత్రి పలాస ప్రభుత్వ సామాజిక ఆస్పత్రికి వచ్చారు. అయితే ప్రసూతి వైద్యరాలు అందుబాటులో లేకపోవడంతో నర్సులు సాధారణ డెలివరి చేసేందుకు యత్నించారు. ఈక్రమంలోనే బేబిని కప్పి ఉన్న బెలూన్ పేలి పసికందు మరణించింది. సరైన వైద్యసేవలు అందకపోవడమే ఈ పరిస్థితికి కారణమని విజయ భర్త సురేష్ ఆరోపించారు. రాత్రి 11:30 గంటలకు ఆస్పత్రికి వస్తే డాక్టర్ అందుబాటులో లేకపోవడంతో.. సాధారణ ప్రసవం చేసే క్రమంలో బేబీ సగం బయటకు వచ్చి.. మిగిలిన భాగం కడుపు లోపల ఉండగానే ప్రైవేటు ఆస్పత్రికి తీసుకొని వెళ్లిపోవాలని సిబ్బంది తొందర పెట్టారని..అయితే అప్పటికే బేబీ మృతి చెందినట్టు వాపోయారు. ఈ విషయాన్ని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చిన్నంనాయుడు వద్ద ప్రస్తావించగా.. ప్రసూతి వైద్యురాలు సెలవులో ఉన్నారన్నారు. గర్భిణికి సంబంధించిన రికార్డులు వారి వద్ద ఏమీ లేవన్నారు. మధ్యాహ్నం నుంచి పురిటినొప్పులు వస్తే అర్ధరాత్రి వరకు నిర్లక్ష్యం చేశారన్నారు. ముందస్తు సమాచారం ఉంటే వైద్యులు అందుబాటులో ఉండేవారని చెప్పారు. వైద్యం అందించడంలో ఎలాంటి పొరపాటులేదన్నారు.

మహిళా చట్టాలపై అవగాహన

ఇచ్ఛాపురం రూరల్: మహిళల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన చట్టాలపై అవగాహన పెంచుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి పి.రవిశంకర్ అన్నారు. మహిళా దినోత్సవ కార్యక్రమంలో భాగంగా రూరల్ ఐసీడీఎస్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు.

నేత్రపర్వంగా చక్రధరుని డోలోత్సవం


చక్రధర స్వామి దర్శనానికి పానకం కలశాలతో బారులు తీరిన భక్తులు


చక్రధరస్వామికి పుష్పయాగం నిర్వహిస్తున్న అర్చకస్వాములు.

కవిటి: మండలంలోని బెజ్జిపుట్టుగలో వెలసిన శ్రీదేవిభూదేవి సమేత పెరుమాళ్‌స్వామి డోలోత్సవాలు నేత్రపర్వంగా నిర్వహించారు. వేకువజామున సుప్రభాత సేవ, నిత్యదర్శనాలు నిర్వహించారు. ఈ ఉత్సవాల ముగింపురోజున పరిసర గ్రామాలకు చెందిన భక్తులు పానకం ప్రసాదాన్ని స్వామికి నివేదన చేస్తారు. దీని కోసం భక్తులు బారులు తీరారు. యాత్ర ముగిసిన తర్వాత కామదహనోత్సవం, వసంతోత్సవం నిర్వహించారు.